ప్రజాశక్తి
శనివారం 17 డిసెంబరు 2022
5
శ్రీకాకుళం

వంశధార రిజర్వాయర్‌కు అరుదైన గౌరవం

సాగునీటి సరఫరా నాణ్యతలో దేశంలోనే ప్రథమ స్థానం

శ్రీకాకుళం అర్బన్ : రైతులకు సాగునీటి సరఫరా నాణ్యతలో వంశధార రిజర్వాయర్‌కు దేశంలోనే మొదటి స్థానం దక్కింది. నీటి సరఫరా నాణ్యత (పొలాలకు నీటి సరఫరా చేసేందుకు) దేశం మొత్తం మీద కేంద్ర జల వనరుల శాఖ 35 ప్రాజెక్టులను సర్వే చేస్తే, వంశధార రిజర్వాయర్ మొదటి స్థానంలో నిలిచిందని వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

టీచర్ల బదిలీల సందడి

- నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు
- కొలిక్కి రాని సీనియారిటీ జాబితా
- 20న ఆన్‌లైన్‌లో అప్‌లోడ్
- ఎనిమిదేళ్లు ఒకేచోట పనిచేసిన వారికి తప్పని బదిలీ
- కోరుకున్న చోటు కోసం పైరవీలు మొదలు

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల సందడి మొదలైంది. ఈనెల 17వ తేదీ ఆఖరు కావడంతో ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. బదిలీలకు దరఖాస్తులు, ఖాళీలపై ఉపాధ్యాయుల్లో ఎడతెరపని చర్చలు సాగుతున్నాయి. ఇప్పటికీ సీనియార్టీ జాబితా సిద్ధం కాలేదని తెలుస్తోంది. దీనిపై విద్యాశాఖ అధికారులు రెండు, మూడు రోజుల నుంచి కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 38 మండలాల విద్యాశాఖాధికారులు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చి వివరాలను అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో జాబితా రూపొందించడానికి మరో రెండు, మూడు రోజులు సమయం పడుతుందని భావిస్తున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉపాధ్యాయ బదిలీలపై షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఈనెల 14న అమరావతిలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జిల్లా విద్యాశాఖాధికారులకు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీలపై పలు సూచనలు, సలహాలు చేశారు. అందుకు అనుగుణంగా అధికారులు జాబితా తయారు చేయాల్సి ఉంది. బదిలీలకు సంబంధించి ప్రతి మండలంలో ఒకచోట ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్లు తత్సమాన అర్హత కలిగిన పండిట్లు, పీడీల సంఖ్యా వివరాలను సేకరిస్తున్నారు. అంతకంటే తక్కువ సర్వీస్ కలిగిన వారి వివరాలు, ఐదేళ్ల ఒకచోట



పనిచేసిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమాచారాన్నీ తీసుకుంటున్నారు. ఇదే సమయంలో ఆయాచోట్ల ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యనూ నివేదికలో పొందుపరుస్తున్నారు. మొత్తం 38 మండలాల్లో సీనియార్టీ జాబితాను రూపొందించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆమోదానికి పంపిన తర్వాత ఈనెల 20వ తేదీ నాటికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.

మొదలైన పైరవీలు

మూడు నుంచి పదో తరగతి వరకు 138 మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు 96 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం, పీడీ పోస్టులను రద్దు చేయనున్నారు. దీనికి అనుగుణంగా ఉమ్మడి జిల్లాలో ఎన్ని ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నది లెక్కిస్తున్నారు. కోరుకున్న చోటుకు బదిలీ కోసం పైరవీలు సాగిస్తున్నారు. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి అందజేస్తున్నారు.

17 వరకు బదిలీ దరఖాస్తుకు గడువు

టీచర్ల సాధారణ బదిలీలకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 14వ తేదీ నుంచి కేటగిరీ వారీగా దరఖాస్తు చేసుకునేందుకు అనుమతించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 17వ తేదీ రాత్రి వరకు గడువు ఉంది. వచ్చిన దరఖాస్తులను ఈనెల 18, 19 తేదీల్లో పరిశీలించి కేటగిరీ మేరకు ఈనెల 20న సీనియారిటీ జాబితా ప్రదర్శనతో పాటు అభ్యంతరాలకు అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ఒకే చోట ఐదేళ్ల పనిచేసిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎనిమిదేళ్ల పనిచేసిన ఎస్‌జిటిలు, స్కూల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా బదిలీలకు దరఖాస్తు చేయాలన్నది విద్యాశాఖ నుంచి వచ్చిన ఆదేశాలు. దరఖాస్తు చేయకపోతే కేటగిరీ 3, 4 పరిధిలో ఉన్న పాఠశాలలకు బదిలీ చేయనున్నారు.

నిబంధనలకు అనుగుణంగా బదిలీలు

బదిలీలను పారదర్శకంగా చేపడతాం. పాఠశాల విద్యాశాఖ కమిసనర్ ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి నిబంధనలకు అనుగుణంగా బదిలీలు జరుగుతాయి. జిల్లాలో బదిలీలకు సంబంధించి సీనియార్టీ జాబితా రెండు రోజుల్లో సిద్ధమవుతుంది.

జి.పగడాలమ్మ,
జిల్లా విద్యాశాఖాధికారి

పాంప్లెంట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వద్దు

- తూకంలో కచ్చితత్వం ఉండాలి
- రైతులను నష్టపరిస్తే చర్యలు
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం ఉండరాదని, రైతులను నష్టపరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి బోర్డు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ధాన్యాన్ని సేకరించాలని ఆదేశించారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ఛార్జీలను ప్రభుత్వమే చెల్లిస్తున్నారు. జిల్లాలో రైతులే ముందుకు వచ్చి వాహనాలను ఏర్పాటు చేసుకుంటున్నారని... గన్నీ, లేబరు, రవాణా ఛార్జీలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని స్పష్టం చేశారు. రైతుల వద్ద అదనంగా ధాన్యం తీసుకుంటే సంబంధిత మిల్లర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బైండోవర్ కేసుల నమోదుకు వెనుకాడబోమన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లు, వివిఎస్‌లకు ధాన్యం సేకరణపై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ ఎఒలను ఆదేశించారు. ధాన్యం సేకరణలో అవకతవకలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వే బ్రిడ్జి వద్ద కచ్చితత్వం ఉండాలని స్పష్టం చేశారు. మిల్లర్లు కొత్త మోయిశ్చర్ మీటర్లనే వినియోగించాలని సూచించారు. విఎఎస్, డిటిలకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది ధాన్యం సేకరణ వద్ద కొరత ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మండలం నుంచి ముగ్గురు డ్రోన్లు తీసుకునేందుకు సమన్వయం చేసుకోవాలని, ప్రభుత్వం 40 శాతం రాయితీ ఇస్తుందని వివరించారు. వచ్చే నెలలో ధాన్యం సేకరణ ఎక్కువగా ఉంటుందని, ఏఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండకూడదని చెప్పారు.

ధ్యానం సేకరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు శ్రీధర్ వివరించారు. మిల్లెట్ సేకరణపై మండలానికి ఒక కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పి.జయంతి మాట్లాడుతూ ధ్యానం ఇచ్చిన 1700 మంది రైతులకు సుమారు రూ.13 కోట్లు బ్యాంకు ఖాతాల్లో 21 రోజులు గడవక ముందే ప్రభుత్వం జమ చేసిందన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి అన్ని వివరాలను రైతు భరోసా కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫిష్ ఆంధ్రాపై మత్స్య శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు వివరించారు. రైతుబజారు వద్ద ఫిష్ ఆంధ్రా ఒక షాపు ఉందని, అది నడుస్తుందా? లేదా? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంశధార, మడ్డువలస రిజర్వాయర్లపై ఎస్ఇలు డోల తిరుమలరావు, సుధాకర్ కలెక్టర్‌కు వివరించారు. ఎచ్చెర్ల మండలంలో కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ చేస్తామన్నారు. అనంతరం ఎపిఎంఐపి బిందు సేద్యంపై పాంప్లెట్‌లను ఆవిష్కరించారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ నేతాజీ, ఉద్యానశాఖ ఎడి ప్రసాదరావు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

2013 చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి - కొత్తూరు

వంశధార నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సిపిఎం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వం త్యాగం చేసిన వంశధార నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు జాప్యం లేకుండా చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్‌లో చేర్చాలని జిల్లాలో ఐటిడిఎను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, నాయకులు నిమ్మక అప్పన్న, ఎస్.మోహనరావు, రమేష్, దుర్గారావు, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జోనల్ వాలీబాల్ పోటీలు

- క్రీడాకారులు సత్తా చాటాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలకు ఆరు జిల్లాలకు చెందిన మహిళలు, పురుషుల క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఉత్తర కోస్తా జోన్ నుంచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో తొలిసారిగా శాప్ ద్వారా ప్రైజ్‌మనీ టోర్నమెంట్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఒక్కో జోన్‌కు ఒక్కో క్రీడను ఎంపిక చేయడమైందని, అందులో భాగంగా జిల్లాలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా చైతన్యంతో పాల్గొనాలన్నారు. క్రీడాకారులకు పోటీ పడే మనస్తత్వం ఉండాలన్నారు. ఈ రోజుల్లో ప్రో కబడ్డీ, వాలీబాల్ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నట్లు గుర్తుచేశారు. ప్రభుత్వ శాఖల్లో క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ఎంతోమంది క్రీడాకారుల కోటాలో సచివాలయ ఉద్యోగాలు పొందారని చెప్పారు. కార్యక్రమంలో సెట్విస్ సిఇఒ ప్రసాదరావు, కార్యదర్శి పి.సుందరరావు, డిపిఆర్ఒ కె.బాలమాన్ సింగ్, డిఎస్‌డిఒ మాధురీలత, పలువురు పీడీలు, పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

కుక్కల దాడిలో 53 గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి - నౌపడ

సంతబొమ్మాళి మండలం చిన్నమర్రిపాడులో కుక్కల దాడిలో 53 గొర్రె పిల్లలు శుక్రవారం మృతిచెందాయి. చిన్నమర్రిపాడు సమీపంలోని పొలాల్లో కొండపేటకు చెందిన లండ అచ్చెన్న, లండ మల్లేష్, లండ సన్యాసి, కోటిపల్లికి చెందిన కోనారి హరికృష్ణ, శివరాంపురానికి చెందిన సబ్బి కృష్ణయ్య మందలోని గొర్రె పిల్లలు చుట్టూ వలతో కంచెగా కట్టారు. అందులో భద్రపరిచి గొర్రెల మందను మేతకు తీసుకెళ్లారు. వలలో ఉన్న మొత్తం గొర్రె పిల్లలపై కుక్కలు గుంపుగా వెళ్లి దాడి చేసి చంపేశాయి. సాయంత్రం ఐదు గంటలకు పెంపకందారులు తిరిగి వచ్చేసరికి గొర్రె పిల్లలు మృత్యువాత పడి ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని గొర్రెల పెంపకందారులు కోరుతున్నారు.

కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రె పిల్లలు

'ఉపాధి'లో గరిష్ట కూలికి చర్యలు

డ్వామా పీడీ చిట్టిరాజు

ప్రజాశక్తి - బూర్జ

ఉపాధి హామీ కూలీలు గరిష్ట కూలి పొందేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి చిట్టిరాజు సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని వైకుంఠపురం పంచాయతీ పరిధిలోని అల్లిపిల్లిగూడలో చేపడుతున్న రాళ్లచెరువు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు రోజుకు ఆరు గంటలు పనిచేస్తే గరిష్ట కూలి పొందవచ్చని చెప్పారు. ఇందుకు సంబంధించి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కష్టజీవుల అభ్యున్నతికి ఉద్దేశించిన ఉపాధి హామీలో కూలీలే యజమానులు అని చెప్పారు. వంద రోజుల పని దినాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కూలీలందరికీ క్రమం తప్పకుండా ఉపాధి పనులను కల్పించాలని ఆదేశించారు. పంచాయతీ స్థాయిలో రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అన్ని గ్రామాల్లోనూ పనులు ప్రారంభించాల్సిందేనన్నారు. లక్ష్యాల మేరకు కూలీలకు ఉపాధిని చూపించాలని సూచించారు. అనంతరం గోపిదేవిపేటలోని క్లస్టర్ స్థాయి జీవనోపాధుల కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎపిడి జి.హరిత, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ జి.రామచంద్రరావు, ఎపిఒ రాజ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు రామకృష్ణ, తిరుపతిరావు, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

మాట్లాడుతున్న సిఐ లలిత

చట్టాలపై అవగాహన అవసరం

దిశ పోలీస్‌స్టేషన్ సిఐ బి.లలిత

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సత్ప్రవర్తన అలవర్చుకోవాలని దిశ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.లలిత పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో మహిళా సాధికారత సమితి ఆధ్వర్యాన నాలుగు వారాల వర్క్‌షాపులో భాగంగా మూడో వారం బాలల హక్కుల పరిరక్షణ, లైంగిక వేధింపులు అనే అంశంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ప్రలోభాలకు లోను కాకుండా చక్కటి భవిష్యత్‌ను ఏర్పరచుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలగడం వల్ల కుటుంబానికి, తద్వారా సమాజానికి మంచి పేరు తీసుకురాగలరన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.సురేఖ మాట్లాడుతూ కళాశాల విద్య జీవితంలో మంచి మార్పు తీసుకురాగలదని అన్నారు. ఈ సమయంలో కష్టపడి చదవడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మహిళా సాధికారితకు దోహదపడగలదని చెప్పారు. తొలుత మహిళా సమస్యలను నృత్య రూపకంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ప్రమీల, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ ఆర్.హరిత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రిగ్స్ పోటీలు

ప్రజాశక్తి - పలాస

మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర పాఠశాలల బాలబాలికల జూనియర్స్, సీనియర్స్ గ్రిగ్స్ ఆటల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపిపి ఉంగ ప్రవీణ మాట్లాడుతూ నాణేనికి బొమ్మ, బొరుసు ఉంటేనే ఎలా విలువ ఉంటుందో విద్యార్థికి చదువుతో పాటు క్రీడలూ ఉండాలన్నారు. అన్ని రంగాల్లో రాణించినప్పుడే జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించే స్థైర్యం వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల ప్రతిభ బయటపడుతుందన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్‌ను బాలికల విభాగంలో పలాస మహాత్మా జోతిరావు పూలే బాలికల పాఠశాల, బాలుర విభాగంలో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారు. పలు క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఉంగ సాయికృష్ణ, మాజీ ఎంపిటిసి దంతం వైకుంఠరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, పలాస మండల విప్ జి.మోహన్, విద్యా కమిటీ చైర్మన్ ఆర్.రమేష్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పద్మలోచనం, తవిటయ్య, హరిబాబు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎంపిపి ప్రవీణ

ఆదిత్యుని సన్నిధిలో ట్రాన్స్‌కో సిఎండి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ప్రముఖ ఆలయాలైన అరసవల్లి, శ్రీకూర్మం క్షేత్రాలను ట్రాన్స్‌కో సిఎండి బి.శ్రీధర్ కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆయనకు శేషవస్త్రాన్ని కప్పి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ఇఒ వి.హరి సూర్యప్రకాష్ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం శ్రీకూర్మనాథ క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఇపిడిసిఎల్ డైరెక్టర్ వెంకటభాస్కర్, శ్రీకాకుళం ఎస్ఇ దేవప్రసాద్, ఆలయ ఇఒ జి.గురునాథం, పాలకమండలి సభ్యులు డబ్బీరు శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.ఆర్.ఎన్ ఆచార్యులు వారికి స్వాగతం పలికారు.



అరసవల్లిని సందర్శించిన ట్రాన్స్‌కో సిఎండి శ్రీధర్

రక్తదానంతో ప్రాణ దానం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎంఎ) ఆధ్వర్యాన శుక్రవారం ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమన్నారు. జిల్లాలో అవసరాలకు తగ్గట్లు రక్తనిల్వలు ఉండడం లేదన్నారు. అందువల్ల ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. శిబిరాలు స్ఫూర్తిదాయకమన్నారు. 30 మంది రక్తదానం చేశారు. శిబిరంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ పి.వి రాజు, డిటిఎం లోకనాథ్, రెడ్‌క్రాస్ కో-ఆర్డినేటర్ బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస పురపాలక సంఘం

ఆర్.సి.నెం. 896/2022/ ఇ1& ఎఫ్2, తేది: 16-12-2022

నోటిఫికేషన్

ఆమదాలవలస పురపాలక సంఘంలో 15వ ఆర్థిక సంఘం నిధులకు చెందిన పట్టణ ప్రాంత సర్వీస్ లెవెల్ బెంచ్ మార్కింగ్ కు సంబందించి పట్టణ ప్రాంత ప్రధాన సేవలైన (1) **నీటి సరఫరా,** (2) **మురుగు నీరు& పారిశుధ్యం,** (3) **ఘన వ్యర్థాల నిర్వహణ మరియు** (4) **వరద నీటి నిర్వహణకు** గాను **2021-2022** సం.నకు చెందిన ప్రస్తుత పరిస్తితి (Actuals) మరియు 2022-23 సం.నకు సాధించవలసిన లక్ష్యాలుకు (Targets) సేవల ప్రతిపాదిక సూచీలు శ్రీకాకుళం జిల్లా గజిట్ **(పురపాలక అనుబంధ పత్రము-గెజిట్ నెం: 262, తేది: 15-12-2022)** ను పట్టణములో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల్లో **తేది:16-12-2022** నాడు ప్రచురించడమైనది.

కమిషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S. 261/2020

Between:
MYLAPALLI YELLAMMA
...Plaintiff
And:
BARRI CHINNARAO AND ANOTHER
...Defendants
To,
BARRI HARISH (D2) S/o Chinnarao aged 25 years Kunduvanipeta village Ippili (Po) Srikakulam (Mandal &District)

Please take notice that the above suit is posted to 0**6/01/2023** for your appearance in court. You are informed to appear on the said date at **10.30 A.M.** in the forenoon in person or through an Advocate and if you fail to appear on the aforesaid date the matter will be decided exparte on merits.

(Order of the Honourable court of the Principal Junior Civil judge at Srikakulam)

B.MADANA MOHAN RAO
Advocate for the Plaintiff,
New Colony, Srikakulam
Phone : 9440828340

అర్హులకే సంక్షేమ పథకాలు

జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

గ్రామస్తులతో మాట్లాడుతున్న విజయ

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం
రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని హరిపురంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి కుటుంబమూ సంతోషంగా ఉండటమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం, ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని, అక్కడికి అక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ దేవరాజ్, ఎంపిపిలు బోర పుష్ప, పైలా దేవదాస్‌రెడ్డి, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఆసి పురుషోత్తంరెడ్డి, చిట్టిబాబు, నూకయ్యరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన కెజిబివి విద్యార్థులు

విద్యార్థినులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పొందూరు
ఆమదాలవలస మండలం తొగరాంలో జరిగిన పాఠశాల స్థాయి గ్రిగ్స్ జోనల్ మీట్‌లో మండలంలోని లోలుగు కెజిబివి విద్యార్థినులు తమ సత్తా చాటారు. సీనియర్ బాలికల పోటీల్లో వాలీబాల్‌లో ప్రథమ స్థానంలో నిలవగా, షాట్‌పుట్‌లో కె.సంజన ప్రథమ స్థానం, పి.శిరీష రెండో స్థానం సాధించారు. డిస్కస్‌త్రోలో కె.సంజన, పి.శిరీష వరుస రెండు స్థానాల్లో నిలిచారు. జూనియర్ బాలికల విభాగంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలో పాఠశాల ప్రథమ స్థానం సాధించగా, షాట్‌పుట్‌లో డి.హాసిని, కె.రేష్మలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. డిస్కస్‌త్రోలో ఎన్.ధనుశ్రీ, డి.హాసిని వరుస రెండు స్థానాల్లో, జావెలిన్ త్రోలో ఎన్.ధనుశ్రీ, కె.రేష్మ ఫస్ట్, సెకండ్ స్థానాల్లో నిలిచారు. పలు క్రీడల్లో సత్తాను చాటిని విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు రూపవతి, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

రూ.40 లక్షలతో శ్మశానవాటికలు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం
మున్సిపాలిటీ పరిధిలో 4, 17వ వార్డుల్లో రెండు శ్మశానవాటికలను రూ.40 లక్షలతో నిర్మాణం చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం వాటి పనులకు భూమి పూజ చేశారు. ప్రజల కోరిక మేరకు వార్డు కౌన్సిలర్లు పి.మంజులత, టి.లక్ష్మి ఈ విషయాన్ని చైర్‌పర్సన్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆమె పనులను ప్రారంభించారు. రూ.9.82 లక్షలతో గొల్ల వీధిలో మండపం నుండి సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని కమిషనర్ రమేష్‌కు సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మంజులత, టెంక లక్ష్మి, జి.శేఖర్, పిలక విజయ్, లోకేష్, పి.కోటేశ్వరరావు, జయదేవ్, కాంట్రాక్టర్ నారాయణరెడ్డి, ఎఇ కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కేన్సర్ రోగికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న ప్రతినిధులు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు
కొద్ది నెలల నుంచి మల ద్వారా కేన్సర్‌తో బాధపడుతున్న కొండపూరు గ్రామానికి చెందిన డొక్కరి ధర్మారావుకు యువతరం సేవా సంస్థ రూ.15 వేలు ఆర్థిక సహాయం చేసింది. ఆయనది నిరుపేద కుటుంబం కావడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలిసినవెంటనే స్పందించిన యువతరం సేవా సంస్థ సభ్యులు శుక్రవారం ధర్మారావు ఇంటికి వెళ్లి సాయం అందించారు. ఈ సందర్భంగా యువతరం సేవాసమితి అధ్యక్షుడు చింత మురళి మాట్లాడుతూ సమాజంలో మనిషిని మనిషే కాపాడుకోవాలి అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సేవే లక్ష్యంగా సభ్యులు పనిచేస్తున్నారని అన్నారు. సేవా కార్యక్రమాలను సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువతరం సేవా సమితి సభ్యులు చింత మురళి, కార్యదర్శి గోరకల అశోక్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి పోలాకి వంశి, ఇన్‌ఛార్జి ఎస్.జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పలాస: మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1993-94 పూర్వ విద్యార్థులు తమ బాల్య స్నేహితురాలి భర్త అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్నారు. ఆయనకు శుక్రవారం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారు చదువుకున్న పాఠశాలకు ఆరు సిసి కెమెరాలను వితరణగా అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లు రమణ, రమేష్, నారాయణ, సస్సి పద్మినీదేవి పాల్గొన్నారు.

పోతయ్యవలసలో పంట కోత ప్రయోగం

పంట కోత ప్రయోగం చేస్తున్న అధికారులు

లావేరు: మండలంలోని పోతయ్యవలసలో వ్యవసాయ అధికారులు పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ పద్మావతి మాట్లాడుతూ పంట కోత ప్రయోగంతో వరిలో ఎంత దిగుబడి వచ్చిందో తెలుసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్ల అప్పన్న, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, వెంకటాపురం అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, కె.రామ, లక్ష్మణరావు, రైతులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు తనిఖీ

పెన్షన్లను తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి-1 సచివాలయం పరిధిలో కొత్త పింఛన్లపై ఎంపిడిఒ జి.ఉమాసుందరి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కె.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎస్.మల్లేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పరామర్శిస్తున్న కలమట వెంకటరమణ

మెళియాపుట్టి: మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి శుక్రవారం పరామర్శించారు. కరజాడ గ్రామంలో హనుమంతు సూర్యనారాయణ కుటుంబాన్ని, మెళియాపుట్టిలో సర్పంచ్ పాత్ర తల్లి మరణించడంతో ఆయన కుటుంబాన్ని, … వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బూర్ల లలితకుమారి, ఉద్దాన వసంత, పరమేష్‌రెడ్డి, చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-రణస్థలం
మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ సుస్థిరాభివృద్ధి కార్యక్రమ గ్లోబల్ హెడ్ ఠాకూర్ పేర్వాని అన్నారు. శుక్రవారం మండలంలోని బోయపాలెం, నెలివాడ, తిరుపతిపాలెం గ్రామాల్లో పర్యటించి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో అమలవుతున్న దున్నకుండా మొక్కజొన్న సాగు, కొబ్బరిలో అంతర పంటగా పండ్లతోటల పెంపకం, మొక్కజొన్నలో తుంపర సేద్యం, బోరుబావుల పునరుద్ధరణ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించి, అవి రైతుల ఆర్థికాభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. తక్కువ పెట్టుబడితో శ్రమను తగ్గించి, సమయాన్ని, నీటిని ఆదాచేయగలిగే పర్యావరణ హితమైన సాంకేతిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తూ వారికి చేదోడుగా ఉండటానికే నిరంతరం కృషి చేస్తున్నామని అని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ ఎస్.సుమన్ అన్నారు. కొబ్బరి తోటల్లో అంతరపంటల సాగు చేపట్టడం వల్ల రెండో ఏడాది నుండే ప్రతి నెలా కొబ్బరి ఆదాయంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. కొబ్బరి మొక్కల మధ్యగల నేల అంతా సక్రమంగా వినియోగం చేసుకోవడం కోసం ఆచ్ఛాధన పంటగా ఉలవ పంటను ప్రోత్సహిస్తున్నామన్నారు. దీనివల్ల భూమిపై పొరల్లో ఉండే తేమ ఆవిరి కాకుండా కాపాడటం వల్ల కొబ్బరి మొక్కలకు సరిపడా తేమ అంది కొబ్బరి దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులకు అదనపు ఆదాయాన్ని చేకూర్చే మామిడి, జీడి మామిడి, జామ వంటి వివిధ రకాల పండ్ల మొక్కలను రాయితీపై అందిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరిబాబు అన్నారు. బోయపాలెం గ్రామంలో ట్రాక్టర్‌తో నడిచే సీడ్‌డ్రిల్ యంత్రంతో వరి మాగాణుల్లో దుక్కి దున్నకుండా మొక్కజొన్న విత్తనాలు విత్తే విధానాన్ని క్షేత్ర స్థాయిలో చేసి చూపించారు. ఈ విధానాలు రైతులకు పరిచయం చేయడం వల్ల రైతులు కూలీల కొరతను అధిగమిస్తూ, పెట్టుబడి ఖర్చులను ఆదా చేసుకోవడంలో ఎలా దోహదపడుతుందో వివరించారు. కార్యక్రమంలో సంస్థ సమన్వయకర్తలు బిఎల్ఎన్ మూర్తి, పి.తవిటినాయుడు, ఎస్.పి.నారాయణరావు, రైతులు శ్రీహరిరాజు, మండల రవికుమార్, వేణుగోపాల్, పి.సింహాచలం, బోయి సూరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

డిఎస్‌పి శివరామిరెడ్డి

ట్రాఫిక్ ఐ లాండ్‌ను ప్రారంభిస్తున్న డిఎస్‌పి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం
ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు సహకరించాలని కాశీబుగ్గ డిఎస్‌పి శివరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని మార్కెట్ జంక్షన్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ఐ లాండ్‌ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రజల్లో మార్పు రానంత వరకూ ప్రమాదాల నివారణ కొంత కష్టమేనని అన్నారు. వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, తాగి బండి నడపడం నేరమన్నారు. పట్టణంలో నిఘాకు కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ గోవిందరావును ఆదేశించారు. పట్టణంలో ప్రధాన కూడళ్లను ఎంపిక చేసి, కెమెరాలు బిగించాలని సూచించారు. ట్రాఫిక్ ఐ లాండ్ ఏర్పాటుకు సహకరించిన మాధవధారకి చెందిన ట్రాఫిక్ ప్రేమికుడు సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఐ సతీష్‌కుమార్, ఎస్ఐ గోవిందరావు, వ్యాపారవేత్త ఆసీ శ్రీనివాసరెడ్డి, మహిళా పోలీసులు, పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బెయిల్ రద్దు చేయాలని నిరసన

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి - టెక్కలి
ఎమ్మెల్సీ అనంతబాబుకు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ టిడిపి నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు కార్యకర్తలు సిద్ధమవ్వగా పోలీసులు అడ్డుకోవడంతో నాయకులు, పోలీసుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. దళిత యువకుడు హత్య కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ఎమ్మెల్సీకి బెయిల్ ఇవ్వడం దోషుల్ని కాపాడటమేనని, ఆయన అక్రమాలు, అన్యాయాలను ప్రోత్సహించడమేనని అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి, నివాళులర్పించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఎమ్మెల్సీ అనంతబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. దీంతో వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం టిడిపి నాయకులు ఎమ్మెల్సీ బెయిల్‌ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మట్ట పురుషోత్తం, మామిడి రాము, హనుమంతు రామకృష్ణ, దల్లి ప్రసాద్‌రెడ్డి, రేయి ప్రీతేష్, మల్లిపెద్ది మధు, కోళ్ల కామేష్, సోడిమూడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పరివర్తనతోనే ఆరోగ్య భద్రత

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్

ప్రజాశక్తి - ఆమదాలవలస
ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రజల్లో సామాజిక పరివర్తన అవసరమని కమిషనరు ఎం.రవిసుధాకర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో యూనిసెఫ్-మెప్మా, మహిళా మార్గదర్శి(ఎన్‌జిఒ) సారథ్యంలో నిర్వహించిన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత(వాష్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.64 కోట్ల ఎఐఐబి నిధులతో రానున్న 50ఏళ్ల వరకు నీటి అవసరాలను తీర్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశుధ్యం మెరుగునకు క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) కార్యక్రమంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆధునిక జీవనశైలిలో భాగంగా వాష్ అంశాలపై ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనిషి జీవనశైలిలో రక్షిత తాగునీరు, పారిశుధ్యం, పరిశుభ్రతల ప్రామాణికతను విస్మరించరానిదన్నారు. వాష్ అంశాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో ప్రచారం, అవగాహన కల్పించడానికి యూనిసెఫ్, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలతో భాగస్వామ్యం కావాలని కోరారు. శిక్షణలో భాగంగా యూనిసెఫ్ జిల్లా సామాజిక పరివర్తన సమన్వయకర్త మోహనరావు, మహిళా మార్గదర్శి డైరెక్టర్ శ్రీనివాసరావు వాష్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య ఎఇ బి.శృజన, మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు వి.గోపీకృష్ణ, జె.అనంతరావు, మహిళా మార్గదర్శి మీనా, మున్సిపల్, మెప్మా, వార్డు సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన సంపూర్ణ శతావధానం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గుండ లక్ష్మీదేవి

తిరుపతిరావును సన్మానిస్తున్న సర్పంచ్, తదితరులు

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్
స్థానిక బాపూజీ కళామందిర్‌లో శుక్రవారం శ్రీ సుమిత్ర కళాసమితి ఆధ్వర్యాన లలితాదిత్య మయూఖం సంపూర్ణ శతావధానం శుక్రవారం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమెరికాలో స్థిర పడిన గన్నవరం లలితాదిత్య ఈ కార్యక్రమానికి హాజరై శతావధానం చేశారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమంలో తొలి రోజు అవధానం చేశారు. కార్యక్రమంలో రాజమండ్రికి చెందిన డాక్టరు దూళిపాల మహా దేవమణి, హైదరాబాద్‌కు చెందిన శంకరనారాయణ అప్రస్తుత ప్రసంగం చేశారు. శ్రీసుమిత్ర కళాసమితి వ్యవస్థాపకులు ఇప్పిలి శంకరశర్మ, పులఖండం శ్రీనివాసరావు, డాక్టరు కొంచాడ సోమేశ్వరరావు, బంకుపల్లి రమేష్ శర్మ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గణిత దశావధానం

కవిటి: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మడ్డు తిరుపతిరావు గణిత దశావధానం అలరించింది. ఈ సందర్భంగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ అవధానాన్ని అనర్గళంగా చెప్పగలిగే గణిత మేధావి మడ్డు తిరుపతిరావు అని కొనియాడారు. ఒక్క అవధానమే కత్తిమీదసామైతే ఎంతో ప్రజ్ఞా పాటవాలు లేకపోతే దశావధానం నిర్వహించడం కష్టమని అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిరావు చేసిన తొమ్మిది అంకెల సంఖ్యలకు ఘనమూలాలు, పది అంకెల సంఖ్యలకు పంచమూలాలు, 3/3, 4/4 పట్టికలను పూరించడం, తదితర అంశాలపై చేసిన అవధానం అబ్బురపరిచింది. పది మంది అడిగిన పది ప్రశ్నలకు తిరుపతిరావు ఏకకాలంలో చెప్పిన సమాధానాలు ఆకట్టుకున్నాయి. అనంతరం తిరుపతిరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్, ఎంపిటిసి ప్రతినిధి డి.ధర్మారావు, హెచ్ఎం బి.మల్లేశ్వరరావు, గణిత ఉపాధ్యాయులు ఎన్.విశ్వనాథం, కె.జానకిరావు, పి.లక్ష్మి, ఉపాధ్యాయులు ఎ.జయలక్ష్మి, బి.జానకిరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో విచారణ చేపడుతున్న కాశీబుగ్గ డిఎస్‌పి శివరామిరెడ్డి

అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి - పలాస
మండలంలోని రెంటికోట గ్రామానికి చెందిన సిహెచ్ యర్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాశీబుగ్గ డిఎస్‌పి శివరామిరెడ్డి అట్రాసిటీ కేసుపై శుక్రవారం విచారణ చేపట్టారు. సిహెచ్ యర్రమ్మ తనకు కులం పేరుతో దూషించారని సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, మంత్ర ఫాల్గుణ, మంత్ర వెంకటారావుపై ఈనెల 12న ఫిర్యాదు చేసింది. ఆమేరకు విచారణ చేసినట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

అచ్చెన్నను కలిసిన టిడిపి నాయకులు

కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడును పలు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలపై చర్చించారు. కురుడు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు చింతల సింహాచలం అచ్చెన్నాయుడును కలిసి తమ గ్రామ సమస్యలు, ఎస్‌సిలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. పలు పంచాయతీల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు కలిసి సమస్యలు వివరించారు.

అచ్చెన్నాయుడును కలిసిన నాయకులు

సచివాలయాల సందర్శన


కంచిలి : మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ వెంకటరమణ

కంచిలి: మండలంలోని జలంత్రకోట, గోకర్ణపురం సచివాలయాలను ఎంపిడిఒ చల్లా శ్రీనివాసరెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పిఎంజెఎవై హెల్త్ కార్డుల మంజూరుపై సిబ్బంది దృష్టి సారించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఈ హెల్త్ కార్డుల మంజూరు చేయాలన్నారు. ఈ కార్డులు ఉంటే దేశంలో ఎక్కడ ప్రమాదం జరిగినా ఇకెవైసి ద్వారా సహాయాన్ని పొందవచ్చన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి హెల్త్ కార్డుల మంజూరు త్వరితగతిన చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు సంబంధించి విఆర్ఒల ఫోన్‌లో ప్రత్యేక యాప్‌లు ఉన్నాయని, వాటి ద్వారా ధ్రువపత్రాలు మంజూరు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ యారడి ఆనందరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలోని పొత్రకొండ సచివాలయాన్ని ఎంపిడిఒ బి.వెంకటరమణ శుక్రవారం సందర్శించారు. సచివాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిఎంజెఎవై హెల్త్ కార్డుల మంజూరును వేగవంతం చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఈ హెల్త్‌కార్డుల మంజూరు చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు సంబంధించి విఆర్ఒల ఫోన్‌లో ప్రత్యేక యాప్‌లు ఉన్నాయని, వాటి ద్వారా ధ్రువపత్రాలు మంజూరు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు

మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

గుండ లక్ష్మీదేవికి హారతులిస్తున్న మహిళలు

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. నగరంలోని గుజరాతీపేటలోని పలు వీధుల్లో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందివ్వడంతో పాటు చంద్రన్న బీమా వంటి కార్యక్రమాలతో పేద ప్రజలకు భరోసా కల్పించామన్నారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాలపై వివక్ష చూపుతూ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని అన్నారు. ప్రజాధనాన్ని పక్కదోవ పట్టించి అరకొర సంక్షేమ పథకాలతో కంటి తుడుపు చర్యగా అందిస్తున్నారని అన్నారు. ఇచ్చిన డబ్బులు తిరిగి గుంజుకునే ప్రయత్నంలో అధిక ధరలు, పన్నుల భారం మోపుతున్నారని చెప్పారు. సామాన్య ప్రజలకు బతకలేని దుస్థితి కల్పించారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళలు హారతులు పట్టారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, ఉపాధ్యక్షులు పిఎంజె.బాబు, కరగాన రాము, భాస్కరరావు, తోణంగి వెంకన్న యాదవ్, సురకాశి వెంకటరావు, కవ్వాడి సుశీల, సీపాన రమ, తదితరులు పాల్గొన్నారు.

బెహరా మనో వికాస కేంద్రం తనిఖీ

పరిశీలన చేస్తున్న అధికారులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్రంలో మనో వైకల్యం గల చిన్నారులను సంరక్షిస్తున్న బెహరా మనో వికాస కేంద్రాన్ని శుక్రవారం ముగ్గురు సభ్యుల జిల్లా అధికారుల బృందం శుక్రవారం తనిఖీలు చేపట్టింది. డిడిఆర్ఎస్ స్కీమ్‌ను పునరుద్ధరించేందుకు వీలుగా ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఆర్‌డిఒ బొడ్డేపల్లి శాంతి, జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి ఎం.కిరణ్‌కుమార్‌లు సందర్శించి అక్కడ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజన వసతి, సౌకర్యాలను పరిశీలించారు.

ఇరు గ్రూపుల మధ్య కొట్లాట

ఒకరికి గాయాలు

గాయపడిన హరిబందు

ప్రజాశక్తి - కవిటి
మండలంలోని గొర్లేపాడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఇరుగ్రూపుల మధ్య కొట్లాటలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు గ్రామంలో ఉన్న చెరువులు, ఉపాధి పనుల గురించి ఇరుగ్రూపుల మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఈ గొడవలో గ్రామానికి చెందిన కర్రి హరిబందుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న హెచ్‌సి వివరాలు సేకరించారు. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గాయపడిన జీవితేజేశ్వరరావు

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం రోడ్డులో జాతీయ రహదారి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సంతబొమ్మాళి మండలం ఉదయపురం గ్రామానికి చెందిన చంద్రమహంతి జీవితేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయపురం నుంచి నరసన్నపేటకు ద్విచక్రవాహనంపై తన కుమార్తెతో వెళ్తుండగా హరిశ్చంద్రపురం రోడ్డు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో జీవితేజేశ్వరరావు గాయపడ్డాడు. 108 సహాయంతో కోటబొమ్మాళి సిహెచ్‌సికి తరలించారు. అక్కడ నుంచి వైద్యుల సూచన మేరకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

కుమ్మరి శాల దగ్ధం

కాలిన శాలను పరిశీలిస్తున్న తహాశీల్దార్

ప్రజాశక్తి - నౌపడ
సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో శుక్రవారం వేకువజామున జరిగిన అగ్ని ప్రమాదంలో మాలగం లచ్చయ్యకు చెందిన కుమ్మరిశాల పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు టెక్కలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనా స్థలాన్ని తహాశీల్దార్ కె.చలమయ్య, ఆర్ఐ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి మధు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. రూ.50వేలు విలువైన మట్టి కుండలు పూర్తిగా కాలిపోయవని, నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

కంచిలి: స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఉదయం 11గంటలకు ఐదు ద్విచక్ర వాహనాల వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. శుక్రవారం ఆయనొక ప్రకటనను విడుదల చేశారు. ఆసక్తిగల వారు తమ ఆధార్‌కార్డుతో పాటు రూ.వెయ్యి ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

మాట్లాడుతున్న కళా వెంకటరావు

వైభవంగా కుంభాభిషేకం

ప్రజాశక్తి - లావేరు

మండల కేంద్రంలోని చంద్రశేఖరస్వామి ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా మహా కుంభాభిషేకం శుక్రవారం నిర్వహించారు. ఆలయ పురోహితులు బాలకృష్ణ, అరసవల్లి దేవస్థానం సౌర ఉపాసకులు నేతేటి హరి సూర్యప్రసాద్ శర్మతో పాటు పండితులు సూర్య నమస్కారాలు, పలు పూజలు చేశారు. హోం అనంతరం ప్రసాదాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో భాస్కరభట్ల నరసయ్య శర్మ, నేతేటి ఉమామహేశ్వర శర్మ, ఎం.చంద్రశేఖర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

దర్శించుకున్న కళా

చంద్రశేఖరస్వామిని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకటరావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆమన వెంట టిడిపి నాయకులు ముప్పిడి సురేష్, యినపకుర్తి తోటయ్యదొర, కె.రమణ, ఎల్.శ్రీనివాసరావు, శంకరరావు, ఎల్.బాబు, తదితరులు ఉన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంజిఆర్ యువసేన

పలు గ్రామాల్లో 'ఇంటింటికీ ఎంజిఆర్'

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండలంలోని మామిడిగుడ్డి, పద్మ, ఆంజనేయపురం, సానిపలెం, సుందరాడ, దారిపేట, గేటుపేట, సిరియాకండి, మకానపల్లి, అప్పోజీపేట, పగడవిల్లి, కులమానిపేట, దాడిపేట, పెద్దపద్మపురం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికీ ఎంజిఆర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల కష్టాలను గుర్తించి, వారి సమస్యలను ఎంజిఆర్ పరిష్కరిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి సీనియరు నాయకులు మామిడి గోవిందరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, గొర్లె శ్రీనివాసరావు, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబురావు, వాలిపల్లి వెంకటరమణ, కలిశెట్టి వేణుగోపాలరావు, మక్క రమణ, సవర మల్లేశ్వరరావు, కవిటి రామస్వామి, రేయి భాస్కరరావు, పతివాడ బుడ్డు, ఎ.దండాసి కొటేష్, నరసింహారావు, ఎంజిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

19న మండలస్థాయి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఆమదాలవలస

మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ సోమవారం మండల స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు తమ్మినేని ధనలక్ష్మి తెలిపారు. శనివారం గ్రామ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చిన వారిని మండల స్థాయి పోటీలకు పంపించాలని గ్రామ సంఘాలను కోరారు. 21వ తేదీ బుధవారం సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను స్పీకర్ సీతారాం అందజేస్తారని తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు పాటలు, మ్యూజికల్ చైర్, తదితర పోటీలు ఉంటాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో ఎపిఎం కూర్మారావు, అన్ని గ్రామ సంఘాల విఒఎలు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత తప్పనిసరి

ప్రజాశక్తి - ఆమదాలవలస

మనబడి నాడు-నేడు పనుల్లో నాణ్యత పాటిస్తూనే త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యా సంక్షేమ అధికారి పైడి కూర్మారావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొర్లకోట జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనులను హెచ్‌ఎంలతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సౌకర్యార్థం నిత్యం నీటి వసతితో పాటు బాలబాలికలకు వేరువేరుగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పనకు, అదనపు క్లాస్ రూముల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఆ నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ మనబడి మన బాధ్యత అన్న భావంతో పేరెంట్స్ కమిటీ బాధ్యత తీసుకోవాలని సూచించారు. తరగతి గదులలో పిల్లలకు మంచి గాలి, వెలుతురు, వెంటిలేషన్ సౌకర్యంతో పాటు కన్సల్డ్ వైరింగ్, ఫ్యాన్స్, ఫర్నిచర్, గ్రీన్ బోర్డ్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఎం.దేవరాణి, పేరెంట్స్ కమిటీ సభ్యులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కూర్మారావు

రాజ్యలక్ష్మితో మాట్లాడుతున్న ఇఇ సుగుణాకరరావు

మంచినీటి పథకం పనులు పరిశీలన

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని సమగ్ర తాగునీటి పథకం పనులు వేగవంతం చేయాలని ఇఇ సుగుణాకరరావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎఐఐబి ప్రాజెక్టుకు సంబంధించి బాహుదాలో ఇన్‌ఫిల్టర్ బావి నిర్మాణం కోసం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సుగుణాకరరావు, కమిషనరు రమేష్, డిఇ సుధాకర్, ఎఇ పృధ్వీ, చైర్‌పర్సన్ ప్రతినిధి పిలక సంతోష్ స్థలాన్ని గుర్తించారు. అనంతరం సంతపేట పంపు హౌస్ దగ్గర మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సుగుణాకరరావుతో మాట్లాడుతూ ఇన్‌ఫిల్టరేషన్ బావి నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బెంక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోలు

కొత్తూరు: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల నుండి ఎడి రాజగోపాలరావు పర్యవేక్షణలో జోరుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం అయ్యింది. బలద గ్రామానికి చెందిన రైతులు నుండి ఆర్‌బికెల ద్వారా సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ దళారులకు నమ్మి మోసపోవద్దని, నేరుగా రైతులు ఆర్‌బికెలు అమ్మకాలు చేయాలని, సకాలం రైతు బ్యాంక్ ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.

మిల్లర్లు ఎకనాలెడ్జ్‌మెంట్ చేయాలి

ప్రజాశక్తి - జలుమూరు

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు రైస్ మిల్లులకు పంపించిన ధాన్యానికి మిల్లర్లు వెంటనే ఎకనాలెడ్జ్‌మెంట్ చేయాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పలు రైస్ మిల్లులను సిఎస్‌డిటి పి.గణేష్‌తో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లర్లకు పలు సూచనలు చేశారు. మిల్లులకు చేరుకున్న ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లు ఎకనాలెడ్జ్ మెంట్ చేయడం ద్వారా రైతుల ఖాతాలకు సకాలంలో నగదు జమ చేయబడుతుందన్నారు. ఎకనాలెడ్జ్‌మెంట్ విషయంలో మిల్లర్లు అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు.

మిల్లర్లతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి తహశీల్దార్ శ్రీనివాస్

లింగ వివక్షత విడనాడాలి

ప్రజాశక్తి - పోలాకి

సమాజంలో లింగ వివక్షత విడనాడాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.అరుణకుమారి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వెలుగు ఎపిఎం రాజారావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇకపై లింగ వివక్షతపై ముగింపు పలకాలని నినాదాలు చేస్తూ ప్రధాన మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, మండల కన్వీనరు కణితి కృష్ణారావు, తహశీల్దార్ శ్రీరాములు, ఎపిఎం రాజారావు, డిప్యూటీ తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ బలగ సూర్యప్రకాష్‌రావు, వైసిపి నాయకులు ఆర్.త్రినాథరావు, వెలుగు సిసిలు, విఒఎలు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు, అధికారులు

ధాన్యం కొనుగోలుపై అవగాహన

మెళియాపుట్టి: మండలంలోని పట్టుపురం గ్రామంలో ధాన్యం కొనుగోలుపై తహశీల్దార్ పి.సరోజిని రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎఒ దానకర్ణుడు, ఆర్ఐ అన్నాజీరావు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

పారిశుధ్యం మెరుగుకు సహకరించాలి

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

మేజరు పంచాయతీలో పారిశుధ్యం మెరుగునకు ప్రజలకు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి రఘుపాత్రుని యోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పారిశుధ్య కార్మికులతో ఆయన మంచినీటి బావుల క్లోరినేషన్ చేపట్టారు. బావి చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బండి వచ్చినప్పుడు మాత్రమే బండిలో వేయాలని, రోడ్లపై చెత్త వేయటంతో కుక్కలు, పందులు సైరవిహారం చేస్తున్నాయన్నారు. కొందరు మంచినీటి బావుల వద్ద నీటి కోసం వచ్చినప్పుడు ఇంట్లో చెత్తను బావి పక్కనే వేయటం వల్ల బావి పరిసర ప్రాంతాలు చెత్తతో నిండిపోతున్నాయని, ఇక నుంచి బావి చుట్టూ చెత్త వేయరాదన్నారు.

'క్లాప్'పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

మున్సిపల్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ వీక్లీ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం నుండి క్లాప్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వాలంటీర్లు క్లాప్‌పై రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ మధుమూర్తి, టౌన్ ప్లానింగ్ అధికారి నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, సచివాలయ సిబ్బంది, ఆర్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి - కంచిలి

మండలంలోని జలంత్రకోట ప్రాథమిక పాఠశాల, జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నాడు, నేడు పనులను ఎంపిపి పైల దేవదాసురెడ్డి శుక్రవారం పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు, బోధన అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో యువతే కీలకం

పొందూరు: దేశ రక్షణలో యువతే కీలకమని, దేశ యువత సైనికిడి మాదిరిగా సమాజంలో మెలగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవాసుదేవరావు అన్నారు. విజయ్ దివస్ 51వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్లు చందన, రవీంద్ర, నాగరాజు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

మండలంలోని కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి నిధులు వినియోగంపై సమీక్షించారు. సమావేశంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వెచ్చ సంతోష్, సర్పంచ్ మండల్, కె.మోహనరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.